క్లుప్తంగా

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

రాపర్ల(పామర్రు): మండలంలోని రాపర్ల గ్రామంలోని శ్రీ వీరాంజనేయస్వామి ఆలయ ఎనిమిదో వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. తొలుత ఆలయంలోని వీరాంజనేయస్వామికి పంచామృతాలతో అభిషేకం చేశారు. అనంతరం స్వామికి ఘనంగా పూజాధికాలను నిర్వహించారు. తదుపరి స్వామికి పలురకాల వంటకాలను నివేదనలు సమర్పించారు. అనంతరం భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం జరిపారు. ఆలయ నిర్వాహకులు కాకర్ల నాగభూషణం, విజయలక్ష్మి, కమిటీ సభ్యులు కాకర్ల ప్రభాకరరావు, తుంగల అంజయ్య, బ్రహ్మాజీ, రవి కుమార్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కరాటేలో విద్యార్థిని ప్రతిభ

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు ఏఏఎస్ఎం అండ్ వీవీఆర్ఎస్ఆర్ పాలిటెక్నిక్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్‌లో ఫస్ట్ ఇయర్ చదువుతున్న విద్యార్థిని పి.కీర్తి జాతీయ ఓపెన్ కరాటే చాంపియన్ షిప్‌లో పాల్గొని ప్రథమ స్థానం పొందింది. ఈ విషయాన్ని ఆ కాలేజీ ప్రిన్సిపాల్ ఎస్.రాజశేఖర్ బుధవారం విలేకరులకు తెలిపారు. చిలకలూరిపేటలో ఈ నెల 3న వాసవీ గ్రాండ్ ఏసీ మోడ్రన్ షాపింగ్ మాల్ ఈ చాంపియన్‌ను అందించినట్లు పేర్కొన్నారు. ఇండియన్ అసోసియేషన్ కరాటే వరల్డ్ జపాన్ వారు వివిధ రాష్ట్రాలకు చెందిన వెయ్యి మంది విద్యార్థులతో నిర్వహించిన జాతీయ పోటీల్లో వ్యక్తిగత చాంపియన్‌షిప్‌ను తమ విద్యార్థిని సొంతం చేసుకుందని తెలిపారు.

ముళ్ల పొదల తొలగింపు

నందివాడ: నందివాడ-ఎల్ఎన్‌పురం ప్రధాన రహదారి వెంబడి ఎల్ఎన్‌పురం-కుదరవల్లి సమీపంలో ముళ్ల పొదలు దట్టంగా పెరిగిపోయి వాహనదారులకు ఇబ్బందిగా మారాయి. ఈ క్రమంలో వైఎస్సార్ సీపీ నాయకుడు తమ్మినేని సోమేశ్వరరావు, పలువురు చేపల రైతులు ఆర్థిక సాయంతో పొక్లెయిన్ ఏర్పాటు చేసి బుధవారం ముళ్లపొదల తొలగింపు పనులు చేపట్టారు.

టెన్నిస్ పోటీల్లో ప్రతిభ

గుడివాడ టౌన్: ఎన్టీఆర్ జిల్లా టీమ్ చాంపియన్‌షిప్ టేబుల్ టెన్నిస్ పోటీల్లో తమ విద్యార్థులు పతకాలు సాధించినట్లు కేకేఆర్ గౌతమ్స్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ ప్రిన్సిపాల్ పి. లక్ష్మీ ప్రసాద్ బుధవారం తెలిపారు. ఈ నెల 3వ తేదీ విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన చాంపియన్‌షిప్ పోటీల్లో బాలికల విభాగంలో ఎల్.తేజశ్రీ, ఎ.తనిరిక, ఎల్.పార్వతి షణ్ముఖశ్రీ తృతీయ బహుమతి సాధించినట్లు పేర్కొన్నారు. కె.గీతంకృష్ణ, ఎస్. సిద్దార్థ, జె.హనీష్ బెస్ట్ ప్లేయర్ అవార్డు సాధించారని తెలిపారు.

ఫార్మసీ కళాశాలలతో జాతీయ అభివృద్ధి

గుడ్లవల్లేరు: ఫార్మసీ కళాశాలల స్థాపనతో పరిశ్రమల పరిశోధనలో జాతీయ అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందని గుంటూరు ప్రియదర్శిని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్.బాబూరావు పేర్కొన్నారు. గుడ్లవల్లేరు వీవీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ కళాశాలలో బుధవారం జాతీయ ఫార్మసీ దినోత్సవాన్ని కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.లక్ష్మణరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఫార్మసీ పితామహుడు ప్రొఫెసర్ మహదేవ్ లాల్ షరాఫ్ జయంతిని జాతీయ ఫార్మసీ నాడే నిర్వహించనున్నట్లు డాక్టర్ బాబూరావు తెలిపారు.

మండలాభివృద్ధికి కృషి చేయాలి

పెదపారుపూడి: మండలాభివృద్ధికి అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని ఎంపీపీ గోగం సురేష్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి పేదవాడి సొంతింటి కల నెరవేర్చాలని పార్టీలకు అతీతంగా కొన్ని సల్థాలు ఇచ్చారన్నారు. ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించకపోతే ఎలా అని ప్రశ్నించారు. ప్రభుత్వం నుంచి లబ్ధి పొంది నిర్మాణ పనులు చేపట్టని లబ్ధిదారులను గుర్తించి, జాబితా తయారు చేసి ఇస్తే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి రద్దు చేయించనున్నట్లు హౌసింగ్ ఏఈ మల్లికార్జునరావుకు వివరించారు. ఎంపీడీఓ సీతామహాలక్ష్మి, వైస్ ఎంపీపీలు రజిని, పద్మ, ఎంపీటీసీ సభ్యులు పద్మజ, శ్రీనివాసరావు, మోహన్, సర్పంచ్‌లు హర్షవర్ధన్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

సచివాలయాల వ్యవస్థ దేశానికే ఆదర్శం

పెదపారుపూడి: సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన సచివాలయాల వ్యవస్థ దేశానికే ఆదర్శంగా మారిందని ఎమ్మెల్యే అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని చినపారుపూడిలో ఉపాధి హామీ పథకం ద్వారా సుమారు రూ.43 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్, ఎంపీపీ గోగం సురేష్‌తో కలిసి బుధవారం ప్రారంభించారు.

గ్రామాభివృద్ధికి కృషి

గ్రామంలో ఉన్న వాటర్ ట్యాంక్ శిథిలావస్థకు చేరడంతో ట్యాంక్ నుంచి మంచినీళ్లు వృథాగా పోతున్నాయని సర్పంచ్ నగుళ్ల శ్రీనివాసరావు ఎమ్మెల్యే అనిల్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గ్రామంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు తాను సొంతగా రూ.లక్ష ఇస్తానని పేర్కొ న్నారు. ఎంపీడీఓ టీ. సీతామహాలక్ష్మి, తహసీల్దార్ మాధవరావు, మార్కెట్ యార్డు డైరెక్టర్ నాగరాజు, సర్పంచ్‌లు శ్రీనివాసరావు, పేరేసు, వైఎస్సార్ సీపీ నాయకులు శ్రీనివాసరావు, నాగమలేశ్వరరావు, శ్రీధర్, డేవిడ్ పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

ముదినేపల్లి రూరల్: పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని డీఈఓ అబ్రహం అన్నారు. మండలంలోని బొమ్మినంపాడు హైస్కూల్లో బుధవారం తనిఖీ చేశారు. డీఈఓ మాట్లాడుతూ ఇప్పటికే ప్రీ పబ్లిక్ పరీక్షలు ముగియగా పబ్లిక్ పరీక్షలకు కొద్దిరోజులకు మాత్రమే గడువు ఉన్నట్లు చెప్పారు.

శివరాత్రికి సర్వం సిద్ధం

- రేపు మహా శివరాత్రి
- దక్షిణ కాశీ ఐలూరు ముస్తాబు

తోట్లవల్లూరు: దక్షిణ కాశీ ఐలూరులోని శ్రీగంగా పార్వతీ సమేత శ్రీరామేశ్వరస్వామి ఆలయం శివరాత్రి వేడుకలకు ముస్తాబైంది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చే అశేష భక్తజనవాహిని కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 8వ తేదీన శివరాత్రికి సుమారు లక్ష మందికిపైగా భక్తులు స్థానిక కృష్ణానదిలో పుణ్యస్నానాలు చేయడంతోపాటు పితృదేవతలకు పిండ ప్రదానాల అనంతరం రామేశ్వరస్వామిని దర్శించుకుంటారు. పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ఆదేశాలతో భక్తుల రద్దీకి అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. బారికేడ్ల ఏర్పాటు, లడ్డూ, పులిహోర ప్రసాదాల తయారీ పనులు సాగుతున్నాయి. ఉయ్యూరు, మచిలీపట్నం నుంచి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడవనుంది.

నదిలో జల్లుస్నానాల ఏర్పాటు

కృష్ణానదిలో నీరు లేనందున ఎప్పటిలాగే అధికారులు జల్లుస్నానాలు ఏర్పాటు చేస్తున్నారు. నదీ తీరంలో నాలుగుబోర్లు వేయించి జల్లుస్నానాలు ఏర్పాటు చేశారు. అలాగే ఎండ తీవ్రతకు అనుగుణంగా నీడ కోసం షామియానాలు, తాగునీటి కోసం ప్రత్యేకంగా ఏడు చేతి పంపులు సిద్ధం చేశారు. పుష్కరఘాట్ వద్ద, ఆలయం వద్ద ప్రత్యేక మెడికల్ బృందాలు, అంబులెన్స్‌లు, ఫైర్ సిబ్బందిని అందుబాటులో ఉంచుతున్నారు.



ఐలూరులో ముస్తాబైన రామేశ్వరస్వామి ఆలయం



కృష్ణానదిలో జల్లుస్నానాల ఏర్పాట్లను పరిశీలిస్తున్న జెడ్పీటీసీ రామ్మోహన్‌రెడ్డి, తహసీల్దార్ కుసుమకుమారి

ముమ్మరంగా పారిశుద్ధ్య చర్యలు

గ్రామంలో నాలుగు రోజులుగా పారిశుద్ధ్య చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఉయ్యూరు-ఐలూరు, కృష్ణాపురం-ఐలూరు మధ్య ప్రధాన రహదారుల వెంట ముళ్లపొదలను జేసీబీలతో పంచాయతీ సిబ్బంది తొలగిస్తున్నారు. పుష్కర్‌ఘాట్ పరిసర ప్రాంతాలను శుభ్రం చేస్తున్నారు. తాగునీటి ట్యాంకు శుభ్రం చేయడంతోపాటు రహదారుల వెంట బ్లీచింగ్ చల్లిస్తున్నారు. ఆయా పనులను జెడ్పీటీసీ సభ్యుడు రామ్మోహన్‌రెడ్డి, తహసీల్దార్ కుసుమకుమారి, ఎంపీడీఓ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి సుభాష్‌కుమార్, ఆలయ ఈఓ జయశ్రీ పర్యవేక్షిస్తున్నారు.

శైవాలయాలు ముస్తాబు

పామర్రు: శివరాత్రిని పురస్కరించుకుని పలు శైవాలయాల్లో శివ పార్వతుల కల్యాణ మహోత్సవానికి ఆలయాలను సుందరంగా సిద్ధం చేస్తున్నారు. స్థానిక సోమేశ్వరస్వామి ఆలయంలో శివరాత్రి సందర్భంగా అదే రోజు సాయంత్రం శివపార్వతుల కల్యాణం ఉంటుందని ఆలయ అధికారి వెంకటరెడ్డి బుధవారం తెలిపారు. అంకమ్మతల్లి ఆలయంలో శివలింగానికి అభిషేకాలను నిర్వహించి అదేరోజు సాయంత్రం కల్యాణ మహోత్సవం నిర్వహిస్తామని ఆలయ కమిటీ అధ్యక్షుడు అప్పారావు తెలిపారు. రాపర్లలోని గణ్యశ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి కల్యాణోత్సవానికి సర్వం సిద్ధం చేశామని ఆలయ నిర్వాహకులు కాకర్ల బలరామమూర్తి పేర్కొన్నారు.



పామర్రులో ముస్తాబవుతున్న సోమేశ్వరస్వామి ఆలయం

కొండలమ్మ ఆశీస్సులు అందరిపై ఉండాలి



కొండలమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే కొడాలి నాని

గుడ్లవల్లేరు: అమ్మలను గన్న అమ్మ వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అన్నారు. బుధవారం ఆయన దేవస్థాన కాలక్షేప మండప నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. త్వరితగతిన నిర్మాణం పూర్తి చేసుకుని మండపం భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. తొలుత అమ్మవారికి కొడాలి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఆయన్ను ఆలయ చైర్మన్ శేషం గోపి ఆలయ మర్యాదలతో సన్మానించి అమ్మవారి చిత్రపటంతో పాటు లడ్డూ ప్రసాదాలను అందజేశారు. ఎన్టీఆర్ స్టేడియం వైస్ చైర్మన్ పాలేటి చంటి, ఆలయ ఈఓ సురేష్, వ్యవసాయ కమిటీ జిల్లా డైరెక్టర్ పెన్నేరు ప్రభాకరరావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ శాయన రవి, పార్టీ జిల్లా యువజనాధ్యక్షుడు మెరుగుమాల కాళీ, పార్టీ మండల బూత్ కమిటీల కన్వీనర్ కోటప్రోలు నాగు, ఎంపీటీసీ సభ్యులు దిలీప్‌కుమార్, సోమేశ్వరరావు, సర్పంచులు జ్యోతి, లక్ష్మణరావు, రామ్మోహనరావు, అర్జునరావు, నాయకులు కుటుంబరావు, గోపి, రంగారావు, మహారెడ్డి మురళీ పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్ విగ్రహావిష్కరణ

గుడ్లవల్లేరు: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని గుడ్లవల్లేరు వైఎస్సార్ బ్రిడ్జిపై ఏర్పాటు చేశారు. ఈ విగ్రహాన్ని గురువారం గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) ఆవిష్కరించనున్నారు. అలాగే శేరీ దగ్గుమిల్లిలో ఎమ్మెల్యే కొడాలి అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. గుడ్లవల్లేరులో జరిగే వైఎస్సార్ చేయూత కార్యక్రమంలో ఆయన పాల్గొనున్నట్లు ఎంపీడీఓ నాగేశ్వరరావు బుధవారం తెలిపారు.

కూరాడ-విన్నకోట రోడ్డుకు మరమ్మతులు

గుడ్లవల్లేరు: ప్రభుత్వ నిధులు రూ.40 లక్షలతో కూరాడ-విన్నకోట రోడ్డుకు మరమ్మతులను నిర్వహించేందుకు బుధవారం పనులను ప్రారంభించారు. గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) సహకారంతో ఈ పనులకు నిధులు మంజూరైనందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ శాయన రవి పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ మండల బూత్ కమిటీల కన్వీనర్ కోటప్రోలు నాగు, నాయకులు కుటుంబరావు, రంగారావు, మురళీ, రవి పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ విద్యార్థులకు నగదు పురస్కారం

గుడివాడ టౌన్: కృత్రిమ మేధస్సుపై డచ్ దేశానికి చెందిన అంతర్జాతీయ సాఫ్ట్‌వేర్ కంపెనీ కీమో సంస్థ స్థానిక వీకేఆర్, వీఎన్‌బీ అండ్ ఏజీకే ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో తమ విద్యార్థులు నగదు పుర స్కారాన్ని పొందారని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్‌హెచ్‌వీ ప్రసాదరావు బుధవారం తెలిపారు. ఇటీవల ఆ సంస్థ నిర్వహించిన పోటీల్లో పాల్గొన్న ఎండీఎస్‌వీబీ మణికంఠ, ఎం. ప్రవీణ్, ఐ. హరి, ఎ.హేమలత, సీహెచ్.హారిక, ధనుష్, కౌశిక్, నాగకవిత, ఎం.దివ్య, ఎన్.చందులు నగదు పురస్కారం పొందారన్నారు. ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి రూ. 15 వేల చెక్కును, ప్రశంసా పత్రాన్ని యాజమాన్యం అందజేసినట్లు పేర్కొన్నారు. కళాశాల కరస్పాండెంట్ వేములపల్లి కోదండరామయ్య పాల్గొన్నారు.

సొంతింటి కలను సాకారం చేసుకోవాలి

నందివాడ: పేదలకు సొంతింటి కల నెరవేర్చడమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేసి ఇళ్ల నిర్మాణాలకు నిధులను అందజేస్తున్నారని ఎంపీపీ పెయ్యల ఆదాం పేర్కొన్నారు. మండలంలోని జనార్దనపురం సచివాలయం వద్ద 100 మందికి ప్రభుత్వం రిజిస్టర్ చేసిన ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల స్థలాలు పొందిన లబ్ధిదారులు వీలైనంత త్వరగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని కోరారు. మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ కొండపల్లి కుమార్, వైఎస్సార్ సీపీ నాయకుడు కందుల నాగరాజు, ఇన్‌చార్జి తహసీల్దార్ డి.మల్లిక, సర్పంచ్ సరేళ్ల రత్నకుమారి, ఈఓపీఆర్డీ శ్రీనివాస్, ఆర్ఐ వి.గణేష్ పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీతో 95 శాతం ప్రజలకు భద్రత

గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని

గుడివాడరూరల్: ఆరోగ్యశ్రీ ద్వారా 95శాతం ప్రజలకు భద్రత కల్పిస్తున్నామని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) పేర్కొన్నారు. మండలంలోని మోటూరు గ్రామంలో రూ.50 లక్షలతో నిర్మించినున్న పబ్లిక్ హెల్త్‌యూనిట్‌కు ప్రజాప్రతినిధులు, అధికారులతో కలసి బుధవారం ఆయన శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మండలంలోని ఏఎన్ఎంలకు, వైద్య సిబ్బందికి మెడికల్ కిట్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రుల రూపురేఖలు సమూలంగా మార్చి పేదవాడికి కూడా కార్పొరేట్ వైద్య సేవలు అందించేందుకు వీలుగా నాడు-నేడు పథకం కింద ఆస్పత్రుల ఆధునికీకరణ పనులు పెద్ద ఎత్తున చేపట్టినట్లు పేర్కొన్నారు. పేదల ఆరోగ్య పరిరక్షణకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. కార్యక్రమంలో గుడివాడ మార్కెట్‌యార్డ్ చైర్‌పర్సన్ మట్టా నాగమణివిక్టర్, ఎంపీపీ గద్దె పుష్పరాణి, జెడ్పీటీసీ సభ్యుడు గోళ్ల రామకృష్ణ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్, గ్రామ సర్పంచ్ కొరగంటి పద్మ, పీహెచ్‌సీ వైద్యురాలు దీప్తి, పీఏసీఎస్ అధ్యక్షుడు ఇమ్మడి అశోక్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి జనార్దనరావు, నాయకులు ఆర్‌కే, నరసింహారావు, గంటా శ్రీనివాసరావు, కురగంటి పండు, ఏలేటి ఆంజనేయులు పాల్గొన్నారు.



పబ్లిక్‌హెల్త్ యూనిట్‌కు శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కొడాలి నాని

రైతుల సేవలో మార్కెట్ కమిటీలు

ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ

కైకలూరు: వ్యవసాయ మార్కెట్ కమిటీలు రైతుల సేవలో ముందుంటున్నాయని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ పేర్కొన్నారు. కైకలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో గ్రామీణ ప్రాంత అభివృద్ధి నిధులు రూ.1.20 లక్షలతో నిర్మించిన రెండు వేల మెట్రిక్ టన్నుల గోదామును బుధవారం ప్రారంభించారు. ముందుగా ఎద్దుల బండిపై కార్యాలయం వరకు ఎమ్మెల్యే వచ్చారు. కైకలూరు ఏఎంసీ చైర్మన్ చేబోయిన వీరరాజు మాట్లాడుతూ సభ్యుల సహకారంతో మార్కెట్ కమిటీ ద్వారా సేవలను మరింత ముందుకు తీసుకువెళతామన్నారు. ఏఎంసీ గ్రేడ్ -1 సెక్రటరీ సౌజన్య మాట్లాడుతూ ప్రస్తుత అవసరాల రీత్యా గోదాము రైతులకు ఉపయోగపడుతోందన్నారు. కార్యక్రమంలో కైకలూరు, మండవల్లి ఎంపీపీలు అడవి కృష్ణ, పెద్దిరెడ్డి శ్రీరామ దుర్గాప్రసాద్, కై కలూరు ఏఎంసీ వైస్ చైర్మన్ ఉచ్చుల చినరాజు, కలిదిండి ఏఎంసీ చైర్మన్ సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు భట్రాజు శివాజీ, వెంకటేశ్వరరావు, సర్పంచ్ దానం మేరీ నవరత్న కుమారి, ఏఎంసీ డైరెక్టర్లు ఏసు కుమార్, మూసా, కన్నా కుమారి, జ్యోతిబాబు, పార్వతీ, స్వామి, కుమారి, అచ్చమ్మ, అనితారాణి, మురళీకృష్ణ, పద్మావతి, మత్స్యశాఖ ఏడీ షేక్ చాంద్ బాషా పాల్గొన్నారు.



ఏఎంసీ గోదాములో శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ

రైతులకు రూ. 56.39 లక్షల ఇన్‌పుట్ సబ్సిడీ

మండవల్లి: మండవల్లి మండలంలో గత సార్వా సాగులో పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ బుధవారం మంజూరైనట్టు ఏఓ షేక్ జరీనా పేర్కొన్నారు. మండల పరిధిలో 580 మంది రైతులకు రూ.56.39 లక్షల ఇన్‌పుట్ సబ్సిడీ వచ్చినట్లు ఆమె తెలిపారు.

టీడీపీ విషప్రచారాన్ని నమ్మొద్దు

ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

పమిడిముక్కల: గ్రామాల్లో టీడీపీ వాళ్లు చేసే విష ప్రచారాన్ని నమ్మవద్దని, సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో రెండు బటన్‌లు ఫ్యాన్‌పై నొక్కి వైఎస్సార్ సీపీని ఆదరించాలని కోరారు. పమిడిముక్కల్లో నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను ఎంపీపీ కాసాని వేద సుప్రజ, జెడ్పీటీసీ సభ్యురాలు యేనుగ వెంకటరమణకుమారి, ఎంపీటీసీ గుర్విందపల్లి వంశీతో కలిసి ఎమ్మెల్యే బుధవారం ప్రారంభించారు. గ్రామంలో రూ.25 లక్షల వ్యయంతో నిర్మించిన ఐదు సిమెంట్ రోడ్లను ప్రారంభించారు. మండలంలోని లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తనను ఓడించేందుకు నియోజకవర్గంలో అందరూ ఒకటై పోయారని, గ్రామాల్లో కులాల మధ్య చిచ్చుపెట్టి లబ్ధిపొందాలని చూస్తున్నారని తెలిపారు. స్థానిక సచివాలయంలో రూ.50 కోట్లకు పైగా సంక్షేమ, అభివృద్ధి పనులు చేపట్టామని, అర్హులందరికీ కుల, మత, పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించామన్నారు. రహదారులను కూడా అభివృద్ధి చేస్తామని చెప్పారు. గ్రామాభివృద్ధికి పాటుపడుతున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌ను ఘనంగా సత్కరించారు. అనంతరం గురజాడ గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని ఎమ్మెల్యే అనిల్‌కుమార్ సర్పంచ్ జంపాన వెంకటేశ్వరరావుతో కలిసి ప్రారంభించారు. వైస్ ఎంపీపీలు కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, రాష్ట్ర గౌడ, రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్లు కొంతి వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యలమంచిలి గణేష్, పీఆర్ డీఈ శ్రీనివాసరావు, తహసీల్దార్ సత్యనారాయణ పాల్గొన్నారు.



లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్

వైఎస్సార్ సీపీలోకి భారీగా చేరికలు

గుడివాడ టౌన్: టీడీపీలో గుర్తింపు లేకపోవడంతో అనేక మంది తెలుగుదేశం పార్టీని వీడి వైఎస్సార్ సీపీపై మొగ్గు చూపుతున్నారని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అన్నారు. బుధవారం స్థానిక 17వ వార్డులో ఇటీవల టీడీపీకి రాజీనామా చేసిన జిల్లా బీసీ సెల్ కార్యదర్శి దేవరపల్లి కోటి వైఎస్సార్ సీపీలో చేరారు. కొడాలి నానీ ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. తొలుత గౌతు లచ్చన్న విగ్రహానికి ఎమ్మెల్యే కొడాలి నాని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీకి బీసీలు ఎప్పుడో దూరమయ్యారన్నారు. బీసీలకు గుర్తింపు, విలువ ఇవ్వని పార్టీ టీడీపీ అని పేర్కొన్నారు. బీసీ సంఘాలకు జగన్‌మోహన్‌రెడ్డి ఇస్తున్న ప్రాధాన్యం నియోజకవర్గంలో బీసీలకు తాను ఇస్తున్న ప్రాధాన్యతను గుర్తించి బీసీ సంఘ నాయకులు వైఎస్సార్ సీపీలో చేరుతున్నారన్నారు. దేవరపల్లి కోటి తన అనుచరులు 150 మందితో పార్టీలో చేరడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో 17వ వార్డు ఇన్‌చార్జి దారం కాంచన కుమారి, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు షేక్ బాజీ, సంచార జాతుల కార్పొరేషన్ డైరక్టర్ షేక్ సయ్యద్, నాయకులు సర్దార్‌బేగ్, అలిబేగ్, వైఎస్సార్ సీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి చింతల భాస్కరరావు, డాక్టర్ ఆర్‌కే, దారం నరసింహరావు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు అల్లం సూర్యప్రభ, జ్యోతుల సత్యవేణి, కనకబాబు, అర్జునరావు, నాయకులు రామ్మోహనరావు, కె ఆంజనేయ ప్రసాదు, శేఖర్, ఉమ పాల్గొన్నారు.

అమ్మవారి ఆశీస్సులు ప్రజానీకంపై ఉండాలి

గుడివాడ టౌన్: శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపైన, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిపై ఉండాలని కోరుకుంటున్నానని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అన్నా రు. బుధవారం స్థానిక నీలామహల్ రోడ్‌లో వేంచేసియున్న శ్రీ విజయదుర్గ అమ్మవారి దేవస్థానం వద్ద నిర్మించిన కాలక్షేప మండపాన్ని ఆయన ప్రారంభించారు. తొలుత ఎమ్మెల్యే కొడాలి నానీని దేవదాయ శాఖ అధికారులు, పాలక మండలి స భ్యులు, వేద పండితులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మకర్తల ప్రోత్సాహంతో దాతల సహకారంతో రూ.18 లక్షలతో ఈ మండపం నిర్మించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ జి శిరీష, అర్చకులు లంక పునీత్ శర్మ, ఆలయ కమిటీ చైర్మన్ నయనవరపు శేషుబాబు, సభ్యులు సరళ, కుమారి, పద్మావతి, వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి ఎంవీ నారాయణరెడ్డి, నాయకులు పాలేటి చంటి, మెరుగుమాల కాళీ, జి.హరిబాబు, సింగిరెడ్డి గగారిన్, వి.బ్రహ్మాజీ, శేషగిరిరావు, టీవీ రమణకుమార్, మున్సిపల్ మాజీ కౌన్సిర్లు జోగా సూర్య ప్రకాశరావు, గోకరకొండ బలరామ్ పాల్గొన్నారు.



దేవరపల్లి కోటికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కొడాలి నాని

పేదల అభ్యున్నతి కోసమే పథకాలు

కలిదిండి: పేదల అభ్యున్నతి కోసం సంక్షేమ పథకాలు అమలు చేయడమే కాకుండా, నేరుగా లబ్ధిదారుల ఖాతాకు డీబీటీ ద్వారా నిధులు జమ చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) పేర్కొన్నారు. మండలంలోని కోరుకొల్లులో ఆయన 17వ రోజుగా ప్రజా ఆశీర్వాద యాత్రను నాయకులతో కలిసి బుధవారం కొనసాగించారు. ఎమ్మెల్యే ముందుగా ఆరుతెగ్లపాడులో రూ.3.90 లక్షల గడపగడపకు మన ప్రభుత్వం నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. కోరుకొల్లులో నూతనంగా నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘ భవనాన్ని నాయకులతో కలిసి ప్రారంభించారు. గ్రామంలో 355 మందికి ఇళ్ల స్థల లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ ఇంటి పట్టాలను పంపిణీ చేశారు. గ్రామంలోని లాకుల వద్ద రూ.10 లక్షల మండల ప్రజాపరిషత్ నిధులతో నిర్మించిన క్యాంప్‌బెల్ కెనాల్ నుంచి పోతుమర్రు కాలువకు మంచినీటి ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించారు. కోరుకొల్లు పంచాయతీ పరిధిలో వివిధ ప్రాంతాల్లో రూ. 16 లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్ల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.1.13 కోట్ల నాడు-నేడు నిధులతో నిర్మాణం పూర్తి చేసుకున్న అదనపు తరగతులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో వైఎస్సార్ సీపీకి ఘన విజయం అందించాలని ప్రజలను ఆయన కోరారు. ఎంపీపీ చందన ఉమా మహేశ్వరరావు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, ఏఎంసి చైర్మన్ కొల్లాటి సత్యనారాయణ, పీఏసీఎస్ అధ్యక్షుడు అంకెం నరసయ్య, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తిరుమాని రమేష్ పాల్గొన్నారు.



కైకలూరు ఎన్జీఓస్ కాలనీలో రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

'గుడ్ మార్నింగ్ కైకలూరు'కు విశేష స్పందన

కైకలూరు: గుడ్ మార్నింగ్ కైకలూరు కార్యక్రమం ఎన్జీవోస్ కాలనీలో ఉత్సాహంగా బుధవారం కొనసాగింది. ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) ఇంటింటికీ వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎన్జీవోస్ కాలనీలో రూ.25 లక్షల నిధులతో జీఎస్‌బీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఎంపీపీ అడవి కృష్ణ, సర్పంచ్ దానం మేరీ నవరత్న కుమారి, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు చెరుకువాడ బలరామరాజు, జిల్లా మైనార్టీ సెల్ నాయకులు రఫీ జిల్లా క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షుడు పాట్రిక్ పాల్, నాయకులు సతీష్, నాగు, ఆంజనేయులు, మహ్మద్ గాలిబ్ బాబు, నారాయణ, ఫిర్దోస్ ఖాన్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

శివరాత్రి మహోత్సవాలు ప్రారంభం

కలిదిండి: పార్వతీ సమేత పాతాళ భోగేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి మహోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఎంపీడీఓ దినతేజ్ స్వామిని దర్శించుకున్నారు. ఆలయ ఈఓ శింగనపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ మొదటి రోజు మాఘ బహుళ ఏకాదశి రోజున స్వామివారిని, అమ్మవారిని పెళ్లి కొడుకు, పెళ్లి కుమార్తెగా అలంకరిస్తామని తెలిపారు.

పెద్దింట్లమ్మ జాతరకు ఏర్పాట్లు

కైకలూరు: కొల్లేటికోట పెద్దింట్లమ్మ జాతరకు సంబంధించి ఏర్పాట్లు శరవేగంగా పూర్తవుతున్నాయని ఆలయ ఈఓ కందుల వేణు గోపాలరావు బుధవారం తెలిపారు. ఈ నెల 11 నుంచి 24 వరకు పెద్దింట్లమ్మ జాతర (తీర్థం) నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు.

గ్రామ స్వరాజ్యం కోసం సీఎం జగన్ కృషి

ఎమ్మెల్యే కొడాలి నాని



సచివాలయ శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కొడాలి నాని

గుడివాడరూరల్: జ్యోతిరావుపూలే, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, గాంధీ చెప్పినట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ స్వరాజ్యానికి కృషి చేస్తున్నారని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) పేర్కొన్నారు. మండలంలోని శేరీగొల్వేపల్లిలో రూ.43.60 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ఎమ్మెల్యే బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గుడివాడ నియోజకవర్గంలోని మారుమూల ప్రాంతాల్లో సైతం ప్రజలకు మేలు చేసే సచివాలయాలు ఏర్పాటు చేశామన్నారు. చంద్రబాబు, పవన్, బీజేపీలకు వాళ్ల స్వార్థ ప్రయోజనాలు తప్ప ప్రజల మంచి పట్టదన్నారు. రానున్న ఎన్నికల్లో మరోసారి సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి గెలుపును ఎవరూ ఆపలేరని ఎమ్మెల్యే ధీమావ్యక్తం చేశారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ చైర్‌పర్సన్ మట్టా నాగమణివిక్టర్, ఎంపీపీ గద్దె పుష్పరాణి, సర్పంచ్‌లు లక్ష్మీభవానీ, భారతి, స్థలదాత తేల్ల నాగరాజు, ఎంపీటీసీ సభ్యుడు శ్రీరామాంజనేయులు, వైఎస్సార్ సీపీ నాయకులు గిరిబాబాయ్, ఆర్‌కె, ఇమ్మడి అశోక్, నరసింహారావు, సచివాలయ కన్వీనర్ మద్దాల విజయ, రామాంజనేయులు, కోఆప్షన్ సభ్యుడు చేబ్రోలు సురేష్ పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం

గుడివాడ టౌన్: జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్-2 వైద్య పరీక్షలు పట్టణంలోని దనియాల పేట, గౌరీశంకరపురం సచివాలయాల్లో బుధవారం నిర్వహించారు. కార్యక్రమాల్లో డాక్టర్లు సుష్మ, కెజియా, బి.సునైనా, జీవీ రమణ, తేజస్విని, కె.రాణి, కృష్ణగిరీష్, గంగరాజు వైద్యసేవలందించారు.